17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 14 అక్టోబర్ 2024 | పేజీలు 9

## నూతన వంతెనకు ఎమ్మెల్యే కాలవ భూమిపూజ



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు – కలేకుర్తి మధ్య వేదవతి నది గుండా నూతన బ్రిడ్జి నిర్మాణానికి విజయదశమి రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు కోసం గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే 40 కోట్ల రూపాయల నిధులు న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ (ఎన్‌డిబి) ద్వారా ప్రతిపాదించామని, అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీనిని పట్టించుకోకుండా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లలేదని విమర్శించారు. ఇప్పటి పరిస్థితుల ప్రకారం ఆ ప్రాజెక్టు ఖర్చు 48 కోట్ల రూపాయలుగా పెరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన మరియు ఆర్థిక శాఖ మంత్రి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి ఈ ప్రాజెక్టును సానుకూలంగా స్వీకరించినట్లు చెప్పారు. బ్రిడ్జి నిర్మాణాన్ని తమ ప్రభుత్వ హయాంలో పూర్తి చేయడమే లక్ష్యమని, ప్రజలకు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం కలిగేలా చేసే బాధ్యతను

మిగతా 2లో

## నిందితులను కఠినంగా శిక్షిస్తాం

- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ - గత ప్రభుత్వ విధానాల వల్లే ఇలాంటి సంఘటనలు
- హిందూపురం ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఎంపీ పార్థసారథి



**హిందూపురం, మేజర్ న్యూస్:** నిందితులు ఎలాంటి వారైనా కఠినంగా శిక్షించి తీరుతామని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గ్యాంగ్ రేప్ బాధితులను ఆమె ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు హిందూపురం ఎంపీ పార్థసారథి బాధితులను పరామర్శించారు. అనంతరం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరించిన విధానాలే ఇలాంటి చర్యలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గంజాయి ని పూర్తిగా నిర్మూలించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించామన్నారు. వైయస్సార్సీపి కేవలం రాజకీయం చేస్తోంది తమ పార్టీ ఉనికి కోసమే ప్రతి అంశాన్ని ప్రభుత్వంపై నెట్టివేసి లబ్ధి పొందాలని ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తొలగించాలనే ఉద్దేశంతో ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. వారి మాటలకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు మండలం నల్ల బొమ్మిని పల్లి గ్రామం సమీపంలో ఉపాధి కోసం వలస వచ్చిన కుటుంబం పై గుర్తు తెలియని దుండగుల చేతిలో అత్యాచారానికి గురైన అత్తా కోడలు ఆసుపత్రిలో వారిని పరామర్శించడం జరిగిందన్నారు. వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఈ అంశాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. నిందితులు ఎలాంటి వారైనా వారిని ఉపేక్షించేది లేదన్నారు. వారిని

మిగతా 2లో

## శ్రీవారి గ్రామోత్సవం

- శమీ మండపం వద్ద ఆస్థాన పూజలు..

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీమద్ లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో శరన్న నవరాత్రి ఉత్స వాలు అత్యంత వైభవం గా జరిగాయి. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలో ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులను క్షమిం మండపం వద్దకు చేర్చి, అక్కడ సెమీ పూజ నిర్వహించి ఆస్థాన సేవ పూజ కైకరం పూర్తి చేసి స్వామివారిని వివిధ పుష్పాలతో విశేషాలంకరణగా వించారు. అనంతరం అశ్వ వాహనంపై స్వామి వారు భక్తులకు తిరుమల వీధులలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల అర్చకులతో పాటు ఆలయ ఈవో వెండిదండి శ్రీనివా సరెడ్డి, ఉభయ దారులు పాల్గొన్నారు.



### దేవాదాయ శాఖ పర్యవేక్షణ లోపం...

## పెన్నహోబిలం క్షేత్రంలో అడుగడుగునా ఆర్థిక అరాచకం.!

- లడ్డు ప్రసాదం విక్రయాల్లో అంతులేని మాయాజాలం
- బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యాల కల్పన, రథోత్సవ ఏర్పాట్ల ముసుగులో నిధుల దోపిడి
- విజిలెన్స్ విచారణ చేయించి, నిజా నిజాలు నిగ్గు తేల్చాలని భక్తుల డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో గత రెండేళ్లకు పైబడి పాలన సాగించిన ఆలయ కార్యనిర్వాహణాధికారి అడుగడుగునా ఆర్థిక అరాచకానికి తెర తీశారన్న బహిరంగ విమర్శలు భక్తులు వ్యక్తం చేస్తున్నారు. దేవదాయ శాఖ అధికారుల కనీస పర్యవేక్షణ కొరవడడంతో అందిన కాటికి అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆలయ ఆదాయాన్ని కొల్లగొట్టడమే తన వంతు పనిగా ఆలయ పాలన కొనసాగించినట్లు తెలుస్తోంది. ఆయన బాధ్యతలు తీసుకున్న తొలినాళ్ల నుంచే ఆలయ అభివృద్ధి పనుల ముసుగులో భారీగా నిధులు కాజేశారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆలయ పరిసరాల్లో బయో టాయిలెట్ల ఏర్పాటు, వసతి గృహాల సముదాయం పేరుతో నిధులు సేకరణ, భక్తులకు అన్నదాన సంతర్పణ, వసతు గదుల నిర్వహణ, ఇలా అన్ని రకాల అంశాల్లో భారీగా ఆలయ ఆదాయానికి గండి కొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. లడ్డు ప్రసాదం తయారీ, విక్రయాల్లో





అంతులేని అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. నన్ను అడిగేవారు ఎవరూ లేరన్న అహంతో నాణ్యతలేని లడ్డు ప్రసాదాన్ని ఆఫ్లైన్లో దర్జాగా భక్తులకు అమ్మేసిన ఘనుడు ఆలయ అధికారి బాగానే కాసులు

మిగతా 4లో

## గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేయాలి

### – సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం నల్లబొమ్మినిపల్లి గ్రామంలో బళ్లారి నుండి ఉపాధి కోసం వచ్చిన కుటుంబం వాచ్మెన్, అతని కొడుకును కత్తులతో బెదిరించి అత్త , కోడలిపై అత్యాచారంకు పాల్పడిన దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.పొట్టకూటి కోసం వచ్చిన అత్తాకోడళ్లపై గ్యాంప్‌రేప్‌కు పాల్పడిన ఘటన తీవ్రంగా కలచివేసిందని, ఇది అత్యంత బాధాకరమన్నారు.నిందితులను గుర్తించి వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సామూహిక హత్యాచారం చేసిన నిందితులకు కఠినంగా శిక్షిస్తే, ఆ శిక్ష ఎలా ఉండాలంటే వేరే వారు ఎవరైనా కూడా మహిళలపై అత్యాచారానికి పాల్పడాలంటే భయపడే విధంగా శిక్షను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెల్లవారుజామున అత్తా కోడలపై నలుగురు వ్యక్తులు సామూహిక హత్యాచారం పరారైన నిందితులను తక్షణమే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించి బాధ్యత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారికి అండంగా నిలబడి ధైర్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## నేటి నుండి "పల్లె పండుగ" పంచాయతీ వారోత్సవాలు

ఓబులదేవరచెరువు,మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా నేటి నుంచి 19 తేదీ వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాబర్ట్ విల్స్ అని తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులకు ఈనెల 14 నుండి 19 వరకు ప్రారంభోత్స వాల గురించి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరు కావాలన్నారు. అలాగే సంబంధించిన అధికారులు హాజరు కావాలన్నారు.


## నిందితులను కఠినంగా శిక్షించాలని వినతి



కదిరి, మేజర్ న్యూస్: చిలమత్తూరు మండలంలో సామూహిక మహిళలపై అత్యాచారం చేసిన నిందితులను తక్షణ మే అరెస్టు చేయాలని కోరుతూ కదిరి పట్టణ సిఐ డివి నారా యణరెడ్డి కి సిపిఎం నాయకులు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయ కులు మాట్లాడుతూ చిలమత్తూరు మండలం నల్లబొమ్మనపల్లిలో ఆర్.ఎన్ పేపర్ మిల్లు లో వాచ్మెన్ గా బళ్లారి నుండి వలస వచ్చిన కుటుంబం పైన సామూహిక అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, ముస్తక్, బాబ్జాన్, నారాయణ, ఆంజనేయులు, రఫీ, నాగరాజు, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన వైసిపి నాయకులు

కూడేరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మరుట్ల 2 వ కాలనీ కి చెందిన వైసిపి నాయకుడు ఏకిల రాము కుమారుడు యశ్వంత్ వివాహం గార్లదిన్నె మండలం పెనకచెర్ల గ్రామానికి చెందిన హేమసుందర కుమార్తె శిరీష తో ఆదివారం వరుని స్వగృహం నందు వైభవంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, తోపుదుర్తి భాస్కర్ రెడ్డి, ఆలూరు సాంబ శివారెడ్డి, ప్రసన్నాయపల్లి మహానంద రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ గార్లదిన్నె నాయరాయణ రెడ్డి, పలువురు నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



# నూతన వంతెనకు ఎమ్మెల్యే కాలవ భూమిపూజ

మొదటి పేజీ తరువాయి

తీసుకుంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే కాలవ జన్మదిన వేడుకలను మండల తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులతో కలిసి తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుకున్నారు. ఈ కార్యక్రమంలో కలేకుర్తి లాలెప్ప, సుదర్శన్, ఆనంద రాజులు, వేలూరు మరియప్ప, బీటీ రమేష్, మిల్ చంద్రశేఖర్ గుప్తా, చాంద్ భాషా, నాగభూషణం, ఎల్ఐసి గోపాల్, అనిల్, వెంకటేశులు, చౌదరి, అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షిస్తాం

మొదటి పేజీ తరువాయి

కఠినంగా శిక్షించేంతవరకు తమ ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు. అమాయకమైన మహిళలపై అతి దారుణమైన చర్య జరిగిందని వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గంజాయి వల్ల యువత తప్పుదోవ పట్టిందన్నారు.దీనికి గత ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణం అని మండిపడ్డారు.ఘటన జరిగిన 24 గంటలలోనే నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితులు 6 మంది ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా వాటిని పట్టుకు వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొల్ల కుంట అంజనప్ప, రాష్ట్ర కార్యదర్శి రామాంజినమ్మ ,హిందూపురం పట్టణ అధ్యక్షులు డి.ఈ.రమేష్, లీగల్ సెల్ శివ శంకర్ స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# విశ్వవిద్యాలయంలో మద్యం టెండర్లు నిర్వహించడం ఉన్నత విద్యను దిగజార్చడమే..

### – వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో ఉన్నతమైనటువంటి అనంతపురం జేఎన్టీయూ విశ్వవిద్యాలయం నందు జిల్లా అధికారులు రాబోవు మద్యం టెండర్లను నిర్వహించడం విశ్వవిద్యాలయ కీర్తిప్రతిష్టలను దిగజార్చడమే అని విద్యార్థులు విద్యను అభ్యసించే ప్రదేశాన్ని ఇలా ఉపయోగించుకోవడం చాలా బాధాకరమని వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువతను పక్క ద్రోవ పట్టించే అంశాలైన డ్రగ్స్,మాదక ద్రవ్యాలు, మందు, హత్యా రాజకీయాలు ఇలా అనేక అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో వెళుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని టెండర్ల నిర్వాహకం అనువైనటువ ప్రాంతాలలో జరపాలి అటువంటి ప్రాంతాలలో చేస్తే ఎవరు వ్యతిరేకించరు. కానీ రాబోవు తరాలకు విద్యాబుద్ధులు అందించే విశ్వవిద్యాలయం యందు ఇలా మద్యం టెండర్ల కోసం ఉపయోగించడం కూటమి ప్రభుత్వం కు సిగ్గుచేటు అన్నారు. విశ్వవిద్యాలయాలనేటివి నిరంతరం పరిశోధన కేంద్రాల మూలాలుగా ఉన్నటువంటి ఈ విశ్వవిద్యాలయ స్థలాల్లో ఇలా మద్యం టెండర్లను నిర్వహించడం వలన విద్యార్థుల ఆలోచన తీరుని మళ్లించడమే ఈ పద్ధతి జిల్లాలోని ఉద్యమకారులు,ప్రజా సంఘాల నాయకులు, విద్యావంతులు,మేధావులు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలన్నారు. ఎక్కడైతే అధికారులు మద్యం టెండర్లు నిర్వహిస్తున్నారో జేఎన్టీయూ ఆడిటోరియంలో వేలాదిమంది విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే ప్రదేశమని మరిచిపోయి అనంతపురం ప్రభుత్వ అధికారులు ఈ ఆడిటోరియంను ఉపయోగించుకోవడం మేధావులకు, ప్రజాస్వామ్య వాదులకు, ప్రజా సంఘాల నాయకులకు, విద్యార్థి యువజన నాయకులకు తీవ్ర బాధని కలిగిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం తీరును మార్చుకోవాలని రాబోవు రోజుల్లో విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ కాలేజీలు ప్రభుత్వ స్కూలు దగ్గర్లో కూడా మద్యం షాపులు అనుమతించే ఆలోచన ఉన్నా కూడా విరమించుకోవాలని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం తరఫున హెచ్చరించారు.

# మదరసా రబ్బానియాలో ఖత్మె ఖురాన్ కార్యక్రమం




కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని కాలేజీ రోడ్డున జెండామాను వీధిలో గల మదరసా రబ్బానియా లో "ఖత్మె ఖురాన్" కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలానా జియావుల్ హఖ్ హాజరై విద్యార్థినీ, విద్యార్థుల ఖురాన్ పఠనం ఆలకించారు. మౌలానా జియావుల్లా హఖ్ మాట్లాడుతూ "మదరస అంటే కేవలం ఖురాన్ పఠ నమే కాక, విద్యా బుద్ధులు, మంచి నడవడిక, ప్రాపంచిక బోధన, పెద్దల పట్ల గౌరవం, తదితర విష యాలు నేర్పిస్తారని " తెలిపారు. మదరసా కార్యదర్శి హాజీ అత్తా ర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ మన మదరస రబ్బానియా గత 18 సంవత్సరాల నుండి నడుస్తున్నదని, ప్రతి సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు ఖురాన్ పఠిస్తు న్నారని ఈ సంవత్స రం కూడా 12 మంది విద్యార్థినులు ఇద్దరు విద్యార్థులు ఖురాన్ పఠనం పూర్తి చేశారు. పూర్తి చేసిన విద్యార్థు లకు ఖురాన్ తో పాటు విద్యార్థినులకు బుర ఖాలు, అబ్బాయిలకు బట్టలు అందజేస్తు న్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదరసా కార్యదర్శి హాజీ అత్తార్ మహ బూబ్ బాషా, అధ్య క్షులు హాజీ జాఫర్ సాదిక్, కోశాధికారి అజీం ఖాన్, ఉపా ధ్యక్షులు హాజీ నిజాముద్దీన్, హాఫీజ్ అహ్మద్ హుస్సేన్, మౌలిమాలు షాఫి యా నాజ్, షాఫియా కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామి పల్లకి ఊరేగింపు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు దసరా పండుగ సందర్భంగా స్వామివారిని పల్లకిలో ఊరేగించారు. అలాగే శ్రీ స్వయంమేశ్వర స్వామి సిద్ధప్ప స్వామిని పల్లకిలో కూర్చొని పెట్టి ప్రధాన వీధుల గుండా మేల తాళాలతో ఊరేగిస్తూ ప్రజలకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఐదు గంటలకు శమీ వృక్షం దగ్గరికి ప్రజలందరి చేరుకొని టెంకాయ సమర్పించి పూజలు నిర్వహించి శమీ ఆకులను తీసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు చెబుతూ జమ్మి చెట్టు తిరుగుతూ శమీ శమి ఏతి పాపం అర్జునస్య ధనుర్ధాని రామస్య ప్రియదర్శని అంటూ ప్రతిక్షణం చేశారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరుకు చెందిన బోయ నాగేష్(30) అను అతను శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పూర్తి వివరాలు బోయ నాగేశ్ తండ్రి బోయ వన్నూరు స్వామి తెలిపారు. నాగేశ్‌భార్య 3 నెలలకిందట చనిపోయిందని, అప్పటి నుండి బోయ నాగేష్ మానసికంగా భాద పడే వాడని, ఒంటరిగా బత కలేనని తన తండ్రి దగ్గర చెప్పుకొని భాద పడే వాడని, భార్య చనిపోయినప్పటి నుండి తాగుడుకు బానిస అయ్యాడన్నాడు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి 7గంటల సమయంలో తన ఇంట్లో ఎవరు లేనందున ఒంటరిగా జీవితం గడపలేక మనస్తాపం చెంది ఇంట్లో లోపల పైకప్పు కు గల చెక్క దూలానికి చీరతో ఉరి వేసుకుని చనిపోయాడని మృతుని తండ్రి బోయ వన్నూర్ స్వామి తెలిపారు. బోయ వన్నూరుస్వామి ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కె సుధాకర్ కేసు రిజిస్టర్ చేయడం జరిగింది.

### సీఐను కలిసిన తెదేపా

## ముస్లిం మైనార్టీ విభాగం నాయకులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇటీవల ఉరవకొండ నియోజకవర్గం గ్రామీణ సీఐగా బాధ్యతలు తీసుకున్న చిన్న గౌస్ ను స్థానిక తెదేపా ముస్లిం మైనార్టీ విభాగం నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ చిన్న గౌస్ ను కలిసిన తెదేపా ముస్లిం మైనార్టీ నాయకులు చాబాల అల్లా బకాష్, నూర్, తాజుద్దీన్ ఆయనకు శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆయన ఉరవకొండ గ్రామీణ సీఐగా మరోసారి సేవలందించడం గర్వనీయమని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఆకాంక్షించారు. బాధితుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించి సమాజంలో పేరు ప్రతిష్ఠులు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఐ చిన్న గౌస్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదని, అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శర్మాస్ వలి, రహిమాన్, మణీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుంతకల్లు కు వేళ్లే రోడ్డు వర్షాల దాటికి రోడ్డు గుంతలు పడి పూర్తిగా ధ్వంసం కావడంతో ఆదివారం టిడిపి నాయకులు మరమ్మతులు చేపట్టారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన సోదరుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ సూచనలతో టిడిపి పట్టణ అద్యుక్షులు నాయకులు యంకే చౌదరి, చికెన్ శ్రీనా, రాజా, ప్రతాప్, రమేష్ పర్యవేక్షణలో గోతులకు ట్రిప్పర్లతో గ్రావెల్ వేసి పూడ్చివేశారు. దీంతో వాహనాల రాకపోకలకు సుగమమైంది. రోడ్లు గుంతలుపడి రాకపోకలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో సోంత ఖర్చుతో గుంతలకు మట్టి తో పూడ్చుడంతో పలవురు హర్షం వ్యక్తం చేశారు.

## రబీ శనగ పంటలో అధిక దిగుబడులు సాధించండి

**-కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఈ చంద్రాయుడు**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** రబి శనగ పంటలో యాజమాన్యపు పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఈ చెంద్రాయుడు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల సీమలోని కర్నూలు నంద్యాల అనంతపురం జిల్లాల లో సుమారుగా 4.45 లక్షల హెక్టార్లలో రబీ శనగ పంట సాగు చేయడం జరుగుతుందని కావున రైతులందరూ మన ప్రాంతానికి అనువైన రకాలు ఎన్‌బిఇజి. 452.జెజి,11. ఎన్‌బిఇజి857. వంగడాలు అధిక దిగుబడి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి రైతు రబీ శనగ పంట విత్తుకోవడానికి అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు అనువైన సమయం అని విత్తుకొనే ముందు కిలో విత్తనానికి 3 గ్రాముల కార్బెండజం లేదా 1.5 గ్రా టెబుకోనజల్ విత్తన శుద్ధి మరియు ట్రైకోడెర్మా విరిడి పౌడర్ తో విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు సాధారణంగా శనగను వర్షాధారంగా సాగు చేస్తారని నీటి వసతి ఉన్నప్పుడు పూత దశలో పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఎకరాకు 18 కిలోల యూరియా 125 సింగిల్ సూపర్ పోస్పెట్ లేదా 50 కిలోల డిఏపి ని వేసినట్లయితే పంటకు కావలసిన నత్రజని భాస్వరం అందుతాయని అన్నారు పైరు విత్తిన 30 రోజుల వరకు కలుపు లేకుండా చూసుకోవాలని గొర్రుతో అంతర కృషి చేసి కూడా కలుపు నివారించుకోవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సస్యరక్షణ విభాగపు శాస్త్రవేత్త శిరీష, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన పద్మావతి వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు

**-రథం లాగుటకు పోటీపడిన భక్తులు**





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో విజయదశమి పండగను ప్రజలు భక్తశ్రద్ధలతో శనివారం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో బుదిగుమ్మలో శ్రీ వెంకటరమణ స్వామి పద్మావతి ఆలయంలో ఉదయం శ్రీవారికి తెల్లవారుజాము నుంచి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు అర్చనలు, నివేదనలు, దేవతామూర్తులకు అర్చకులు వాసుదేవ స్వామి హిందూ సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరించి అనంతరం పద్మావతి దేవిని భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతరం స్వామి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిరూపమే విజయదశమిని అమ్మ వారి ఆశీస్సులతో అందరికీ విజయాలు అందిస్తుందని తెలిపారు. శ్రీవారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజున శనివారంవిజయ దశమి సందర్భంగా సాయంత్రం శ్రీ వెంకటరమణ స్వామి, పద్మావతి అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం భక్తుల నడుమ మేళతాళాలతో ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాల రథంపై ఉంచి పూజారులు వాసుదేవ స్వామి, జ్ఞానేశ్వర్ స్వామి ఆలయ కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో రథముకు పూజలు నిర్వహించి రథముకు టెంకాయ కొట్టి భక్తులచే రథము లాగు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. వందలాది భక్తులు రథం లాగుటలో పాల్గొని రథం లాగి మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులు జమ్మి చెట్టుకు వెళ్లి పూజలు నిర్వహించి జమ్మి చెట్టుకు టెంకాయలు కొట్టి మొక్కుకోవడం జరిగింది.

## రహదారులపై పశువులు..

**-రాకపోకలకు అవస్థలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములోని పశు వులు ప్రధాన రహదారుల వెంబడి గుంపులు గుంపులుగా తిరగడంతో, ఇటు పాదచారులు, అటు వాహనదారులు తీవ్రమైన అవస్థలు పడుతున్నారు. పశువులను వాటి యజమానులు యదేచ్ఛగా వదిలేయడంతో అవి రహదారుల్లో పోట్లాడడంతో పాదచారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గడియార స్తంభం, కవిత హోటల్, బాలాజీ థియేటర్, చర్చి సర్కిల్ తో పాటు ఎస్.కె ప్రభుత్వ క్రీడా మైదానంలో పశు వులు గుంపులుగా ఉంటున్నాయి. దీంతో ట్రాఫిక్కుకు అంతరాయం కలగడంతో పాటు వాహనదారులకు అడ్డు వస్తుండడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భాలు లేకపోలేదు. వీటిని నియంత్రించడంలో అధికారులు చేపట్టిన చర్యలు సఫలం కాలేదు. పశువులను పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించి, పశువుల యజమానులకు అపరాధ రుసుం విధించిన వారి తీరులో మార్పు రాలేదని పంచాయతీ అధికారి వాపోతున్నారు. పశువులు బహిరంగ ప్రదేశాల్లో సంచరించకుండా వాటి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### ప్రొఫెసర్

## జిఎన్ సాయిబాబాకు నివాళులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** హైదరాబాదులో నిమ్స్ హాస్పిటల్ ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, పౌరహక్కుల ఉద్యమ నాయకుడు జిఎన్ సాయిబాబా శనివారం రాత్రి అనారోగ్యం వలన మరణించడంతో ఆదివారం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎన్ సాయిబాబా మరణానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ చర్యలే కారణం అని, ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా 90 శాతం వికలాంగుడుగా ఉన్న కేంద్రంలో ఎన్ఐఏ సమస్త, మహారాష్ట్రలో 2014లో అప్పటి బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా ప్రొఫెసర్ సాయి బాబాకు మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయని, అక్రమ కేసును బనాయించి సాక్షాధారాలు లేకున్నా యావజ్జీవ కారాగార శిక్షను వేసి పది సంవత్సరాలు నాగపూర్ సెంట్రల్ బంధించడం జరిగినది. జైల్లో ఉన్నప్పుడు ఆరోగ్యం పూర్తిగా క్షీణించి ఉన్న జైలు అధికారులు వారికి వైద్య సేవలను అందించలేదు. సాయిబాబా గారి కేసు మీద, వారి అనారోగ్యం మీద సుప్రీంకోర్టు, బాంబే హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లడంతో కేసును పునర్ పరిశీలించడంతో మరల కోర్టు తీర్పుతో పది సంవత్సరాల తర్వాత 2024 మార్చి నెలలో వారు నిర్దోషిగా విడుదల కావడం జరిగినది. ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా జీవితమంతా పౌర హక్కుల ఆదివాసుల హక్కుల కోసం పోరాడినారు. వారి మరణం పీడిత ప్రజల ఉద్యమాలకు తీవ్ర లోటు, ప్రజా ఉద్యమాల మీద రాజ్యం చేసే నిర్బంధాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో పీడిత ప్రజలు పాల్గొనడం ద్వారానే ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబాకు మనం ఇచ్చే ఘనమైన నివాళిగా తెలుపుతున్నామన్నారు.

## 17 తేదీ వరకు భారీ వర్షాలు...

**-అప్రమత్తంగా ఉండండి**

**- తహశీల్దార్ ఫణి కుమార్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల ప్రజలకు నేటి నుండి 17వ తేదీ వరకు మోస్తారు నుండి భారీ వర్షాలు నాలుగు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్నాయని కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఫణి కుమార్ ఒక ప్రకటన తెలియజేశారు. కావున ప్రజలు వాగులు వంగులు పొంగిపొర్లే ప్రవహించే వైపు ప్రజలు వెళ్లకూడదని ఆయన తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామ రెవెన్యూ అధికారులకుసమాచారం అందించాలన్నారు.




## సిసి ఫుటేజ్ ఆధారంగా 24 గంటల్లో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

హిందూపురం మేజర్ న్యూస్:- సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం నల్లబొమ్మనపల్లి ఓ ఫ్యాక్టరీలో పొట్టకూటి కోసం వచ్చి జీవనం సాగిస్తున్న అమాయక నిరు పేద మహిళలపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితుల సీసీటీవీ రికార్డ్ అయిన దృశ్యాలు వెలుగులోకి రావడం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో సంచలనగా మారిం ది సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగానే నిందితులను 24 గంటల్లోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం అయితే నిందితులు గతంలో ఏమైనా ఇటువంటి నేరాలకు పాల్పడ్డార అనే కోణంలో విచారణ పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఈ కేసు సమాచారంను మీడియాకు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## గ్యార్మీ షరీఫ్ ఫాతెహ వాయిదా



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అడపాల వీధి ఖుబా మసీదు వెనుక వీధిలో ప్రతి సంవత్సరం జరుగు గ్యార్మీ షరీఫ్ ఫతెహ అక్టోబర్ 15 వ తేదీన నిర్వహించాల్సిఉండగా ఈ సంవత్సరం వాయిదా వేయడం జరిగిందని హాజరత్ ఖ్వాజా భంగేష్ మహమ్మద్ అష్రఫ్ అలీ సాహెబ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వ హణ సంస్థ రాబోవు నాలుగు రోజులు వాతావరణం వళ్ళ వర్షాలు పడే సూచ నలను కారణంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమానికి సుమారు 2 వేల నుండి 3 వేల వరకు భక్తాదులు హాజ రవుతారని భక్తాదు లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం గ్యార్మే షరీఫ్ ఫాతేహ జరుపు తేదీని తొందరలోనే తెలుపుతామని హాజ రత్ ఖ్వాజా భంగేష్ మహమ్మద్ అష్రఫ్ అలీ సాహెబ్,హాజరత్ ఖ్వాజా భంగేష్ మహమ్మద్ ఆర్బాజ్ సాహెబ్ తెలియజే సారు.

### అరవకూరు స్టోర్ డీలర్‌గా

## విజయ్ కుమార్ నియామకం

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవకు రుణపడి ఉంటా : డీలర్

కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామము నందు నూతన స్టోర్ డీలర్గా కే విజయ్ కుమార్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా అరవకూరు గ్రామం టీడీపీ నాయకులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రేషన్ షాపు నుండి నిత్యవసర సరుకులను ప్రజలకు శనివారం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా స్టోర్ డీలర్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో డీలర్గా నియమించినందుకు అయ్యావుల బ్రదర్స్ కి గ్రామ టిడిపి నాయకులకు రుణపడి ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే నిత్యావసర సరుకులను ప్రజలకు అందేలా చూసుకుంటానని డీలర్ విజయ్ కుమార్ అన్నారు. అలాగే ప్రజలందరికీ విజయదశమి సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు రేషన్ బియ్యం సరుకులు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



### భారీ వర్షాల నేపథ్యంలో

# అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా, మండల స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యా లయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో వివిధ శాఖల జిల్లా అధికా రులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు భారీ వర్షపాతం కురిసే అవకాశమున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా, మండల స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా మండల స్థాయిలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో చేపట్టాల్సిన యాక్టివిటీలను చేపట్టాలని, ఆయా శాఖల పరిధిలో ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలన్నారు. పశువులకు సంబంధించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పశుసంవర్ధక శాఖ అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాన్నారు. వర్షాలు వల్ల కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో ఎవరు ఉండకుండా చూడాలని, వర్షాలు వస్తున్నాయని ప్రజలకు తె3లియజేయాలన్నారు. విద్యుత్ పోల్స్ పడిపోతే వెంటనే వాటిని పునరుద్ధరించేందుకు సిద్ధంగా ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. వర్షాలు నేపథ్యంలో మున్సిపాలిటీలలో, మండల స్థాయిలో పూడికతీత చేపట్టేందుకు జెసిబిలను సిద్ధంగా ఉంచాలన్నా రు. ఆయా పీహెచ్సిల పరిధిలో గర్భవతులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, మూడు వారాలలోపు ప్రసవం అయ్యే వారిని ఆయా మెడికల్ అధికారులు, సిహెచ్ఓలు తనిఖీ చేసేలా చూడాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. ఒకేసారి భారీ వర్షం కురిస్తే పలు ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందని, సమస్యలు పరిష్కరించేం దుకు, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధం గా ఉండాలని ఆదేశించారు. రిజర్వాయర్ లను, కాలువలను ఎప్పటి కప్పుడు పరిశీలించాలని, మైనర్ ఇరిగేషన్, హెచ్ఎల్సి, హెచ్ఎన్ఎ స్ఎస్ అధికారులు, రెడ్ క్రాస్, పోలీస్, అన్ని శాఖల అధికా రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా చూసుకోవాలని, వర్షాలపై అవగాహన కల్పించాలన్నారు. అధికారులందరూ నిరంతరమా ప్రముత్తంగా ఉంటూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

### చైన్ స్నాచర్ల ముఠా కోసం

# రంగంలోకి ప్రత్యేక పోలీసు బృందాలు

- అనంతపురంలో ఆదివారం జరిగిన చైన్ స్నాచింగు ఘటన ఛేదింపునకై పోలీసుల ప్రత్యేక దృష్టి
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఘటనా ప్రదేశానికి వెళ్లి విచారించిన అర్బన్ డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు
- పోలీసుపరంగా చర్యలు తీసుకున్నాం... ప్రజలుకూడా అప్రమత్తంగా ఉండాలి
- అనుమానితులని భావిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100/112కు తెలపాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం కోవూరునగర్ లో ఈరోజు జరిగిన చైన్ స్నాచింగ్ ఘటన మరియు నిన్న సాయినగర్ లో చోటు చేసుకున్న చైన్ స్నాచింగ్ యత్నం ఘటనల ఛేదింపునకై ప్రత్యేక దృష్టి సారించామని అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ రెండు ఘటనలపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు చైన్ స్నాచర్ల ముఠా కోసం ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపామన్నారు. ఈ రెండు ఘటనల ప్రదేశాలను పరిశీలించి అక్కడి బాధితులతో మాట్లాడి స్నాచర్ల ఆనవాళ్లపై ఆరా తీస్తున్నామన్నారు. పోలీసుపరంగా... నగరంలో డే నైట్ బీట్లు షురూ చేశామని, సిసిపుటేజీలను విశ్లేషిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నేరాల దృష్ట్యా...శివారు ప్రాంతాలలో నివసించే వారు వేకువజామున నిద్రలేచి ఇంటి పరిసరాలు పరిశుభ్రం చేసుకోవడం, ఇంటి ముందు ముగ్గులు పెట్టడం, తోడుగా ఎవరూ లేకుండా మార్నింగ్ వాక్ వెళ్లడం చేయరాదని సూచించారు. ఉదయం నిద్రమత్తులో ఇంటి నుండీ బయటికి వచ్చే మహిళలు చాలా జాగ్రత్తగా ఉండాలని... ఆ సమయంలో గుర్తు తెలియనివారు పలకరించేందుకు ముందుకు వస్తే అప్రమత్తం కావాలన్నారు. మీ కాలనీలో లేదా మీ ప్రాంతంలో ఉదయం సమయాల్లో ఎప్పుడు లేని విధంగా జర్కిన్లు, హెల్మెట్లు ధరించి ఎవరైనా ఖరీదైన హైస్పీడ్ బైక్‌ల మీద అనుమా నాస్పదంగా తిరుగుతుంటే వెంటనే ఆ సమాచారాన్ని సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100/112 కు అందించాలని కోరారు.

### దేవాదాయ శాఖ పర్యవేక్షణ లోపం...

# పెన్నహొబిలం క్షేత్రంలో అడుగడుగునా ఆర్థిక అరాచకం..!

మొదటి పేజీ తరువాయి

వెనకేసుకున్నట్లు ఆలయ సిబ్బంది సైతం విమర్శలు సంధిస్తున్నారు. ఇటీవల జరిగిన పెన్నహొబిలం బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సౌకర్యాల కల్పన పేరుతో, నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల ముసుగులో ఆలయ ఆదాయాన్ని గొల్ల చేశారన్న అభిప్రాయాన్ని స్థానికులు, భక్తుల సైతం బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఆలయ అధికారి అవినీతి తంతుపై నేటి దినపత్రిక సూర్యలో ఎన్నో కథనాలు వెలువడిన దేవదాయ శాఖ అధికారులు కనీస చలనం లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పెన్నోహొబిలం క్షేత్రంలో చోటు చేసుకున్న అవినీతి ఆర్థిక అరాచకంలో తమరి వాటా ఎంతో నని భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అధికారి అవినీతి ఆరోపణలపై కనీసం ఆయనను వివరణ అడిగే పరిస్థితి స్థానిక విలేకరులకు లేకపోవడం బాధాకరం. వివరణ అడిగితే బెదిరింపులకు దిగిన సందర్భాలు లేకపోలేదు.

ఏది ఏమైనా పెన్నహొబిలం ఆలయ అధికారి అవినీతి బాగోతంపై ( ప్రస్తుత ఆలయ అధికారి కాదు) దేవదాయ శాఖ తక్షణమే స్పందించి, విజిలెన్స్ అధికారుల చేత విచారణ చేయించి, నిజా నిజాలు నెగ్గు తేల్చాలని, అవినీతి అరాచకం రుజువైతే ఆయనను తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేయాలని యావన్మంది భక్తులు కోరుతున్నారు.



## వైభవంగా నీలకంఠాపురం దేవస్థానంలో దసరా ఉత్సవాలు

మడకశిర, మేజర్ న్యూస్‌బీ మడకశిర, మండలంలోని నీలకంఠాపురం.దేవస్థానంలో దసరా ఉత్సవాలు,మరియు అందరినీ ఆకట్టుకునే విధంగా ఎద్దుల బండి పై మాజీ మంత్రి రఘువీరా రెడ్డి దంపతులు ఎద్దుల బండి పై కూర్చుని తానే స్వయంగా జంబు సవారి లో పాల్గొన్నారు.

## కనుమ మారెమ్మ ఆలయంలో ప్రత్యేక అలంకరణ, పూజలు



మడకశిర, మేజర్ న్యూస్‌బీ మండల పరిధిలోగల ఆముదాల గొంది,గ్రామ పరిధిలో గల ప్రసిద్ధిగాంచిన కనుమ మారెమ్మ, దేవాలయంలో దసరా శరన్నవ రాత్రుల సందర్భంగా ఆలయ అర్చకులు, కనుమ మారెమ్మ అమ్మవారిని పలు రకాల పుష్పాలతో అలంకరించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శిల్పారామంలో అలరించిన జబర్దస్త్ ఆర్టిస్టుల కామెడీ షో..



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ సమీపంలోని శిల్పారా మంలో జబర్దస్త్ ఆర్టిస్టులు నిర్వహించిన కామెడీ షో పట్టణ వాసులను అలరించింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి శిల్పారామంలో జబర్దస్త్ ఆర్టిస్టులు బుల్లెట్ భాస్కర్, నరేష్, పైమా లు కామెడీ షో నిర్వహించారు. శిల్పారామంలో నిర్వహించిన దసరా ఉత్సవాలకు పుట్టపర్తి పట్టణంతో పాటు సమీప గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు వినోదం అందించాలన్న సంకల్పంతో శిల్పారామం అధికారులు జబర్దస్త్ ఆర్టిస్టులచే కామెడీ షో నిర్వహించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సహకారంతో కామెడీ షో జరగగా, ఆర్టిస్టులు నిర్వహించిన కామెడీ ప్రజలను హాస్యంలో ముంచెత్తింది. ఈ సందర్భంలో బాలబాలికలు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు, సినిమా పాటలకు డ్యాన్సులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై దసరా ఉత్సవాల గురించి, జబర్దస్త్ నటుల కామెడీ షో గురించి ప్రజలకు వివరించారు.

## నేడు అన్నా క్యాంటీన్ ప్రారంభం

కదిరి, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రకటించిన హామీలలో అన్నా క్యాంటీన్ హామీ ఒకటి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో అన్నా క్యాంటీన్ ప్రారంభం కాగా.. సోమవారం కదిరి పట్టణంలోని వేమారెడ్డి సర్కిల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల ఆకలి నింపాలన్న ఉద్దేశంతో ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఇందులో భాగంగానే కదిరి పట్టణంలోని పేదల ఆకలి నింపడానికి అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రారంభో త్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొనాలని కోరారు.

## జేఎన్టీయూలో మద్యం టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలి

### – పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మమైన జేఎన్టీయూ లో అనంతపురం జిల్లా అధికారులు మద్యం టెండర్లను నిర్వహించడం విశ్వవిద్యాలయ కీర్తిని దిగజార్చడమేనని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు.అధికారుల తమ స్వలాభం కోసం వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసించే కేంద్రమైనవిశ్వవిద్యాలయం ఆడిటోరియం ను ఇలా మద్యం టెండర్లకు ఉపయోగించుకోవడం చాలా బాధాకరమని,ఈ టెండర్లను నిర్వహించడాన్ని ఎవరు కూడా వ్యతిరేకించరుకానీ ఎక్కడైతే భావితరాలకు విద్యాబుద్ధులు అందించే స్థావరాలను ఇలా మద్యం టెండర్లకు ఉపయోగించడం ప్రభుత్వం కు సిగ్గుచేటు అన్నారు. విశ్వవిద్యాలయాలనేటివి నిరంతరం పరిశోధన కేంద్రాల నిలయాలుగా ఉన్న ఈ స్థలాల్లో ఇలా మద్యం టెండర్లను నిర్వహించడం వలన విద్యార్థుల దృష్టిని మళ్లించడమే ఈ ప్రక్రియను జిల్లాలోని విద్యావంతులు ,మేధావులు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల

### – గుండెపోటుతో బాధపడుతున్న మనోహర్‌కు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం.




**మడకశిర, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మనోహర్‌కు శుక్రవారం హఠాత్తుగా గుండెపోటు రావడంతో అనంతపురం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం ఆయనను చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే రాజు మెరుగైన చికిత్స కోసం తక్షణ ఆర్థిక సాయంగా 3 లక్షల రూపాయలు, అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయంగా మనోహర్ కుటుంబ సభ్యులకు వారి తరఫున అందజేశారు. ఈ సందర్భంగా వారు మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. తమకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమలకు ధన్యవాదాలు తెలుపుతూ ,వారికి జీవితాంతం రుణపడి ఉంటామని మనోహర్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, మాజీ సర్పంచ్ రాధమ్మ ఆంజనేయులు, మనోహర్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## గ్యాంగ్ రేప్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

### – చిలమత్తూరు ఘటన అత్యంత బాధాకరం... – అనంతపురం పార్లమెంట్ అంగన్వాడీ అధ్యక్షురాలు దళవాయి రమాదేవి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం నల్లబొమ్మినిపల్లి గ్రామంలో బళ్లారి నుండి ఉపాధి కోసం వచ్చిన కుటుంబం వాచ్మెన్, అతని కొడుకును కత్తులతో బెదిరించి అత్తా, కోడలిపై అత్యాచారం పాటుపడిన దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించాలని అనంతపురం పార్లమెంట్ అంగన్వాడీ అధ్యక్షురాలు దళవాయి రమాదేవి డిమాండ్ చేశారు. పొట్టకూటి కోసం వచ్చిన అత్తాకోడళ్లపై గ్యాంప్‌రేప్‌కు పాల్పడిన ఘటన తీవ్రంగా కలచి వేసిందని, ఇది అత్యంత బాధాకరమన్నారు. నిందితులను గుర్తించి వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం తోడుగా నిలబడాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో మహిళలపై అత్యాచారాలు చాలా జరుగుతున్నప్పటికీ అటు కేంద్రంలో.. ఇటు రాష్ట్రంలో.. నిందితులకు కఠినంగా శిక్షలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. సామూహిక హత్యాచారం చేసిన నిందితులకు



కఠినంగా శిక్షిస్తే, ఆ శిక్ష ఎలా ఉండాలంటే వేరే వారు ఎవరైనా కూడా మహిళలపై అత్యాచారానికి పాల్పడాలంటే భయపడే విధంగా శిక్షను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెల్లవారుజామున అత్తా కోడలపై నలుగురు వ్యక్తులు సామూహిక హత్యాచారం చేసి పరారైన నిందితులను తక్షణమే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి అండగా నిలబడి ధైర్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## తనయుడి చేతిలో తండ్రి హతం

### – నగరంలోని జనశక్తి నగర్ లో ఘటన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : తనయుడి చేతిలో తండ్రి హతమైన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఎలా ఉన్నాయి జనశక్తి నగర్ కు చెందిన రవీంద్రారెడ్డిని అతని కుమారుడు కృష్ణారెడ్డి తలపై రోకలిబండతో కొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండ్రి మద్యం మత్తులో గృహ కోల్పోయి విచక్షణారహితంగా అందరినీ దూషిస్తుండడంతో తట్టుకోలేక తనయుడు రోకలిబండతో తలపై మోదడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో సంఘటనకు సంబంధించి అనంతపురం డి.ఎస్.పి శ్రీనివాసరావు, ఎస్సై అల్లా బకాష్ లతో కలిసి విచారణ చేశారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## అనంత ప్రీమియర్ లీగ్
## అండర్- 15లో తాడిపత్రి జట్టు విజయం





**తాడిపత్రి మేజర్ న్యూస్ :** అనంత ప్రీమియర్ లీగ్ అం డర్- 15 క్రికెట్ పోటీ ల్లో తాడిపత్రి అండర్ 15 జట్టు గెలుపొందిం ది. తాడిపత్రి అండర్ 15 జట్టు, ఆత్మకూరు అండర్ 15 జట్టు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదా నంలో ఆదివారం తలపడ్డాయి. సీనియర్ క్రికెటర్ చక్రధారి ట్రస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించడం జరిగింది. సీనియర్ క్రికెటర్ చక్రధారి ప్లేయర్స్ కి సలహాలు సూచనలు ఇచ్చి భవిష్యత్తులో ఆటలలో మంచిగా రానించి ఇండియా జట్టుకి ఆడాలని అనంతపురు జిల్లా కి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. మొదట టాస్ గెలిచిన ఆత్మకూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 121 పరుగులకు 26.1 ఓవర్లలో అలౌట్ తో తాడిపత్రి జట్టులోని ఆదిత్య 5 వికెట్లు సాధించాడు.జిలాన్ 3 వికెట్లు సాధించాడు, అనంతరం బ్యాటింగ్ చేసిన తాడిపత్రి జట్టు 122 పరుగులు సాధించింది.తాడిపత్రి జట్టులోని బురానుద్దీన్ 29 పరుగులు, లిఖిత్ కుమార్ రెడ్డి 23 పరుగులు, అభిరామ్ 22 పరుగులు సాధించారు, తాడిపత్రి జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.గెలుపొందిన తాడిపత్రి జట్టుకు ఏటిఎల్ లలిత, సీనియర్ కోచ్ సాదిక్ వలి, సీనియర్ క్రీడాకారులు, ఆత్మకూర్ కోచ్ రఫీ ,తాడపత్రి క్రికెట్ కోచ్ భార్గవ్ అభినందనలు తెలిపారు.

అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి

**- పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఈ నెల 17 వరకు అధిక వర్షాలు వున్నందున అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పుట్టపర్తి డివిజనల్ అధికారి సువర్ణ అన్నారు. గోరంట్ల తహశీల్దారు కార్యాలయం తుఫాన్ కారాగాణంగా అధిక వర్షాల నేపథ్యంలో అందరూ మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు, అందులో అన్ని శాఖలకు సూచనలు ఇవ్వడం జరిగినది. పంచాయతీరాజ్ శాఖ అందరూ పంచాయతీ కార్యదర్శుల గ్రామ స్థాయిలో వారి సిబ్బంది తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం, గ్రామ స్థాయి లో రోడ్లు మరియు రహదారులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టడం. విద్యుత్ లైన్ లు పరిశీలించి వాటిలో ఎక్కడైనా డ్యామేజ్ ఉంటే వాటిని గుర్తించి వెంటనే సరిచేయడం. త్రాగునీరు కలుషితం కాకుండా చూసుకోవటం, కలుషిత వ్యాదులు వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం. వ్యవసాయ శాఖ - కోతకు వచ్చిన మొక్కజొన్న మరియు వేరుశెనగ పంటలు కి నష్టం వాటిల్లకుంట చర్యలు తీసుకోవడం. నీటిపారుదల శాఖ మండలంలోని అన్ని చెరువులని తనిఖీ చేసి ఏవైనా మరమ్మత్తులు ఉంటే సరిచేయడం. వైద్య ఆరోగ్యశాఖ మూడు నుంచి ఏడు రోజుల లోపు ప్రసవం అయ్యే గర్భవతుల వివరాలు సేకరించి, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం పరిశీలించి వారికి ఏదైనా ఆరోగ్యకి ఇబ్బంది కలిగితే వెంటనే 108 కి మరియు మెడికల్ ఆఫీసర్ కి, కంట్రోల్ రూంకి తెలియజేయాలన్నారు.

# పల్లె పండుగ వారోత్సవాలను విజయవంతం చేయండి

**-హాజరవుతున్న మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకము నిధులతో మంజూరైన పనులకు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు ప్రారంభోత్సవాలు జరుపుట, దేశం అభివృద్ధి జరగాలంటే గ్రామాలు అభివృద్ధి జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 14-10-2024 నుండి 20-10-2024 ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమం మన నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో మన వెలిదడకల గ్రామ పంచాయతీ నందు 14/10/2024 సోమవారం నాడు పత్తికుంటపల్లి లో "పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు" ను నిర్వహించడం జరుగును. కావున గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లు, అధికారులు, అనధికారులు, మండల స్థాయి కూటమి నాయకులు, గ్రామపంచాయతీ స్థాయి కూటమి నాయకులు, కూటమి కార్యకర్తలు, రైతులు, యువతీ-యువకులు, మేధావులు, స్వయం సహాయక సంఘాల లీడర్లు సభ్యులు, విద్యార్థినీ-విద్యార్థులు, గ్రామ పంచాయతీ ప్రజలు ప్రతి ఒక్కరు మీ విలువైన సమయాన్ని కేటాయించి ఈ కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పంచాయతీ కార్యాలయం వారు ప్రకటనలో తెలియజేశారు.

## చౌడేశ్వరిని దర్శించుకున్న తెదేపా నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవమైన చౌడేశ్వరీ అమ్మవారిని తెదేపా సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య, తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరి వెంకటేశ్వరరావ్‌ను సాదరంగా ఆహ్వానించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి,శాలువాతో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరాముడు, మాజి ఎంపిపి వెంకటేషులు, మాధవనాయుడు, డివి ఆంజనేయులు, ఎంపిటిసి పూజారీ ఈశ్వరయ్య, రంగన ప్రసాద్, రంగన గోపాల్, గట్టు మహేంద్ర, పూజారి శంకర, రామాంజి, శ్రీనివాసులు, డీలరు తూముకుంట బాలు, సూరి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ సిటిజన్ బోర్డు ఏర్పాటు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పంది పర్తి పంచాయతీలో ప్రభుత్వం ఆదేశాల మేరకు పల్లె పండుగ సిటిజన్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పందిపర్తి పంచాయతీలో 'పల్లె పండుగ' కార్యక్రమం కొరకు సిటిజన్ బోర్డు ను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, టీడీపీ నాయకులు శ్రీనివాస రెడ్డి, విద్యకమిటీ ఛైర్మన్ జయరాం, వెంకటేశ్, నిడిమామిడి, శ్రీనివాస్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతులతో ప్రజలకు ఇబ్బందులు

**-మద్యం షాపు తీసేయాలని మహిళలు డిమాండ్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గీతానగర్ రోడ్డు నిత్యము వాహనదారులు, మహిళలు, ప్రజలు రాకపోకలతో రద్దీగా ఉంటున్న రహదారి మద్యం బాబుల అడ్డాగ మారింది, అనునిత్యం మందుబాబులతో ఈ నగర్ బిక్కుబిక్కుమంటొంది. మాస్టర్ వీవర్ సిసి హరి ఇంటి సమీపంలో మద్యం తాగుతు, రోడ్డు పై అడ్డంగ పడిపోతు అటు వాహనదారులకు, ఇటు మహిళలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. స్థానిక యస్ ఐ రమేష్ బాబు, గీతానగర్ లో మద్యం తాగితే కఠిన చర్యలు ఉంటాయని గతంలో హెచ్చరిక జారీచేశారు. అయిన కూడా మద్యం బాబుల తీరు మారలేదు. దసర పండుగ పాడ్యమి సందర్భంగ మద్యం తాగి రోడ్డు పై పడుకోవడంతో వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైన ఇక్కడ ఉన్న మద్యం షాపు తీసేసి గీతానగర్ వాసుల సమస్య సంబంధిత అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకుంటారని ఇక్కడ ఉన్న మద్యం షాపును తొలగిస్తారని మహిళలు, వాహనదారులు, కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

**-మూడు రోజుల క్రితం జరిగిన ఘటన**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,**నగరంలోని బుద్దప్ప నగర్ లో సంతోష్ కుమార్ అనే యువకుడు గత మూడు రోజుల క్రితం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. శనివారం రాత్రి స్థానికంగా విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుండడంతో యువకుడు ఉరేసుకున్న ఇంటి తలుపును కుక్క విపరీతంగా మొరిగి తలుపును కొడుతుండడంతో గమనించిన స్థానికులు విషయాన్ని పోలీసులకు అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. దీంతో శనివారం రాత్రి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. అయితే మృతదేహం అత్యంత దుర్భరంగా కళ్ళు తేలిపోయి గుర్తుపట్టని విధంగా మారిపోవడంతో పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు పల్లె పండుగ కార్యక్రమం

**- పాల్గొననున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ..**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో నేడు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొననున్నట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి. కనగానపల్లి మండలం దాదులూరు లో జరగనున్న పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని కార్యాలయ వర్గాలు తెలిపారు.

## మందుల షాపు యజమాని ఆత్మహత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిద్దయ్య గుట్టకు చెందిన సి. శ్రీనివాసులు (40) గత కొన్ని సంవత్సరాలుగా మెడికల్ ఏజెన్సీ తో పాటు మందుల షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల కొన్ని నెలలుగా వ్యాపారం సరిగా జరగకపోవడం. వ్యాపార అభివృద్ధికి కొరకు దాదాపు 6లక్షల వరకు అప్పులు తేవడం జరిగింది. కానీ తెచ్చిన అప్పులకు సరైన వ్యాపారం జరగకపోవడంతో, అప్పుల వాళ్లకి సమాధానం ఏమి చెప్పాలో తెలియక ఈ నెల 13వ తేదీ ఇంట్లో ఎవరూ లేని సమయాన చున్నీతో ఉరివేసుకొని మృతి చెందాడు. సమాచారాన్ని వన్ టౌన్ ఏఎస్ఐ రాజప్రసాద్ కు అందించారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎస్ఐ రాజప్రసాద్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు, బంధువులు, కుటుంబ సభ్యులు, మిత్రులు తెలుపుతున్నారు.

## నడి రోడ్డు పై గుంతలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని బూచర్ల గ్రామం నుంచి కొత్తూరు కు వెళ్లే తారు రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతలు నిండిపోయి ప్రయాణికులకు రైతులకు ఇబ్బందికరంగా మారింది. రాత్రివేళ ప్రయాణించే వాహనదారులు అదుపుతప్పి ప్రమాదానికి గురవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే గుంతలు పూడ్చాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా జరిగిన మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి సీనియర్ జూనియర్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు పండ్లను అందజేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో ధర్మవరం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి, తన సత్తా నిరూపించారని తెలిపారు. ఓటమి పాలు అయినా కూడా నియోజకవర్గ అభివృద్ధికి భవిష్యత్తులో కూడా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడన్నపల్లి నరసింహులు, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బాల్ రెడ్డి, జెసిబి రమణ, సుభహాన్, వడ్డే బాలాజీ, చౌడప్ప, దేవరకొండ రమేష్, రాఘవ, అంజి, రామాంజనేయులు, హరి, మల్లికార్జున, రమేష్, వైయస్సార్సీపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, చందు తదితరుల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన వైయస్సార్‌సీపీ నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షురాలు, రాష్ట్ర మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ను పట్టణ అధ్యక్షులు గోవిందమ్మ శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు గట్ట మంజునాథ్, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆదివారం మేజర్ పంచాయతీలోని జడ్పిటిసి డిసి అశోక్ కుమార్ స్వగృహం నందు మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, నియోజకవర్గ సమన్వయకర్త కెవి ఉషశ్రీ చరణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోవిందమ్మ శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షులు గట్ట మంజూనాథలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, జడ్పిటిసి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు జన్మదిన శుభాకాంక్షలు

### – మురడి ఎంపిటిసి సభ్యుడు గంగాధర్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం తపించే అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, రాయదుర్గం శాసనసభ్యుడు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు జన్మ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యేను కలసి తెదేపా నాయకుడు, మురడి ఎంపిటిసి సభ్యుడు గంగాధర్ శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఎమ్మెల్యేకు బొకే అందజేసి పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి చన్న వీర, పరమేశ్వర, గోపాల్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం గ్రామీణ సిఐకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకుడు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : విజయదశమి సందర్భంగా రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ ను కలిసిన కళ్యం తిప్పేస్వామి, మాజీ మండల కన్వీనర్ మాకాసి వెంకటేశులు. ఈ సందర్భంగా విజయదశమి పురస్కరించుకుని సిఐ వెంకటరమణ కు పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ పరమేశ్వరప్ప, బంకు పరమేశ్వర, పంచర్ గంగన్న, మంజు, హనుమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన వైసీపీ నాయకులు



మడకశిర, మేజర్ న్యూస్: మడకశిర,మండలం వైబిహళ్ళి పంచాయతీలో గల పత్తికుంట, గ్రామానికి చెందిన,వైసిపి నాయకులు తిమ్మెగౌడ, హనుమంత గౌడ, శశి కుమార్, రాధాకృష్ణ, రంగప్ప, హెచ్ హనుమంతరాయప్ప, చాకలి నాగరాజు, జగదీష్, పలువురు, వైసీపీ కి రాజీనామా చేసి మడకశిర, తెలుగుదేశం,పార్టీ కార్యాలయం,నందు తెలుగుదేశం,పార్టీ,ఇన్చార్జ్ గుండుమల,తిప్పేస్వామి ఆధ్వర్యంలో,పసుపు,కండువా కప్పుకొని తెలుగుదేశం,తీర్థం పుచ్చుకోవడం, జరిగినది. ఈ కార్యక్రమంలో గుండుమల, తిప్పేస్వామి, తో పాటు మండల కన్వీనర్, లక్ష్మీనారాయణ,ంవీంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణలు, పాల్గొన్నారు.

## వైభవంగా దసరా ఉత్సవాలు



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో దసరా ఉత్సవాలు పురస్కరించుకొని శనివారం ఘనంగా దేవదేవతల విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం పట్టణ వాసులు నిర్వహించారు.. పట్టణంలోని దాదాపు ప్రధాన దేవాలయాల్లో ఉన్న పది దేవుళ్ళ విగ్రహాలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి, వివిధ వాహనాలపై పట్టణంలో ఊరేగింపుగా తిప్పుతూ చివరగా పెనుగొండ రోడ్డులోని ఉన్న జమ్మి చెట్టు వద్ద చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తిరిగి దేవాలయాలకు విగ్రహాలను ఊరేగింపుగా చేర్చారు. ఈ కార్యక్రమం లో భక్తాదులు, మహిళలు, పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : నంబులపూలకుంట మండల వ్యాప్తంగా ఆదివారం శరన్నవ రాత్రి దసరా మహో త్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా మండలంలోని సోమ రాజుకుంట గ్రామంలో నిర్వహించిన భక్త చింతామణి సత్య హరిచంద్ర నాటక ప్రదర్శన చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. అమ్మవారి పూజా కార్యక్రమాలతో పాటు భక్తులను అలరించాలి. సందర్భంగానే నాటక ప్రదర్శన కార్యక్రమానికి బిజెపి నాయకులు బాబ్ జాన్ 10,000 విరాళం అందించారు. విరాళ మందు చేసిన దాతను కళాకారులు ఘనంగా సన్మానించారు.



# తుఫాన్ ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో సమావేశం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు తుఫాను ప్రభావం కారణంగా భారీ వర్షాలు చూస్తాయని వాతావరణ శాఖ ఉన్నతాధికారుల హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం మండల స్థాయి గ్రామస్థాయి అధికారులతో తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ నరేంద్ర కుమార్ చేపట్టాల్సిన చర్యలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ తుఫాన్ పరిస్థితులపై ఎప్పటికప్పుడు మండల అధికారులతో సమన్వయంలో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఇందులో భాగంగా పల్లె ప్రాంతాల్లో పాత భవనాల్లో నివసించే వారికి తగు సూచన లు ఇవ్వాలని వారు సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలను ఎమర్జెన్సీ సర్వీస్ గురించి మెడికల్ డిపార్ట్మెంట్ తో చర్చించడం జరిగింది. అలాగే ఎంపీడీవో మాధవరెడ్డి మాట్లాడుతూ ఎప్పటి కప్పుడు మండలంలో పారిశుద్ధ్య పరిస్థితులను గమనిస్తూ దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వంక, వాగు ప్రాంతం దగ్గరలో నివసించే వారిని ఖాళీ చేయించి సమీపంలోని సచివాలయాలకు, రైతు సేవ కేంద్రా లకు తరలించమని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వేరు శనగ సాగు చేస్తున్న రైతులకు పంట కోత కోయకుండా ఉండేటట్లు చూసుకొని ఇప్ప టికే పంట చేతికి అందిన వారు ఇళ్ల దగ్గర గాని గోదాముల్లో గాని భద్రపరచుకోవాలని సూచిం చారు. తుఫాను ఉధృతి బట్టి వరి వేరుశనగ పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా పొలాలకు గట్లకు గండి కొట్టి దిగువ భాగానికి నీరు మరలించెల చూసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు, ఏఎన్ఎంలు, వెటర్నరీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాంగ్ రేప్ నిందితులను అరెస్ట్ చేయాలి

### – దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం నల్లబొమ్మినిపల్లి గ్రామం లో బళ్లారి నుండి ఉపాధి కోసం వచ్చిన కుటుంబం వాచ్మెన్, అతని కొడుకును కత్తులతో బెదిరించి అత్త ,కోడలిపై అత్యాచారం పాటుపడిన దుండ గులను వెంటనే పట్టుకొని శిక్షించాలని, దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.పొట్టకూటి కోసం వచ్చిన అత్తాకోడళ్లపై గ్యాంప్‌రేప్‌కు పాల్పడిన ఘటన తీవ్రంగా కలచి వేసిందన్నారు హత్యాచారం చేసిన నిందితులకు కఠినంగా శిక్షిస్తే, ఆ శిక్ష ఎలా ఉండాలంటే వేరే వారు ఎవరైనా కూడా మహిళలపై అత్యాచారానికి పాల్పడాలంటే భయపడేలా శిక్షను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెల్లవారుజామున అత్తా కోడలపై నలుగురు వ్యక్తులు సామూహిక హత్యాచారం పరారైన నిందితులను తక్షణమే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించి బాధ్యత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారికి అండంగా నిలబడి ధైర్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

### – వామపక్ష పార్టీ నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సభ్యసమాజం తలదించుకునేలా భర్తల ఎదుట భార్యలపై అత్యంత కిరాతకంగా అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివారం సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం సిఐ శ్యాం కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అత్తా, కోడలపై అత్యాచారం కు పాల్పడిన మానవ మృగాలు సమాజంలో జీవించే అర్హత కోల్పోయారని వారిని సత్వరమే అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు ఈ సందర్భంగా కోరారు. సమాజంలో మహి ళలకు రక్షణకు కరువైం దని మహిళలపై దాడికి పాల్పడిన, అత్యాచారానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షించడానికి ప్రత్యేక చట్టాలు రూపొందిం చాలన్నారు. ఇటి సంఘటనలు గురైన బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా, రక్షణ కల్పించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.



## ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు ఉచిత డీఎస్సీ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : త్వరలో రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్న సందర్భంగా ఎస్సీ ఎస్టీ లకు చెందిన డీఎస్సీ అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఎంపికైన అభ్యర్థులకు ఉచితంగా డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నట్లు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి రెడ్డి బాలాజీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ,గిరిజన సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ శిక్షణ మూడు నెలల పాటు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 11 నుండి 21వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, డిఎడ్, టెట్ అర్హత సాధించిన వారు ఇంటర్మీడియట్, స్కూల్ అసిస్టెంట్ లకు డిగ్రీ బిఈడి టెట్ విద్యార్హత కలిగిన వారు అర్హులని వార్షిక ఆదాయం 2.5 లక్షల లోపు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆన్లైన్ ఆఫ్లైన్ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ డీఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కన్నుల పండువగా అమ్మవారి గ్రామోత్సవం




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రోజుకో దవ్యాలంక రణలో భక్తులకు దర్శన భాగ్యం అందించిన కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహాన్ని ఆదివారం వందలాది భక్తులు ప్రత్యేక దీపాలంకరణలు, సుగంధ పుష్పాలతో ప్రత్యేకంగా రూపొందించిన వాహనంపై కొలువు తీర్చి భక్తి శ్రద్ధలతో కనుల పండువగా గ్రామో త్సవాన్ని నిర్వహించారు. అమ్మవారు కొలువైన ప్రత్యేక వాహనం ముందు వందలాది భక్తులు జయజయ ద్వారా నినాదాలు ఇస్తుం డగా, మంగళ వాయిద్యాలు హోరు, టపాసుల వెలుగులలో అమ్మవారికి అడుగడుగునా గృహస్తులు మంగళ హారతి పట్టారు.

## బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

### – మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ :నేడు కదిరిలో జరుగు బైక్ ర్యాలీ, అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీల కూటమి నాయకులకు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నుండి కాలేజీ సర్కిల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడంతోపాటు అన్నా క్యాంటీన్లు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించ బడుతున్నదని కావున మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు అభిమానులు తరలిరావాలని కోరారు.

# వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## - అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు.... - జిల్లా కలెక్టర్ టీఎస్. చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లాలో మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సూచించారు. ఆదివారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులులతో కలసి డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు.డివిజన్, మండలస్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని 15 శాఖల అధికారులతో సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో ప్రాథమిక సమాచారాన్ని సేకరించి విపత్తును ఎదుర్కొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎట్టి పరిస్థితులలో ఎలాంటి నష్టాలు జరగకుండా ప్రజలు, అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. విపత్తు నివారణ పనులను బాధ్యతాయుతంగా చేపట్టాలన్నారు. పట్టణ, గ్రామ,స్థాయి వార్డు సచివాలయాలు ,పంచాయితీ, మున్సిపల్ సిబ్బంది ద్వారా పరిస్థితులను తెలుసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహాయక చర్యలు, పునరావస కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి పనులు చేపట్టాలన్నారు. ఆయా డివిజన్ల ఆర్డీవోలు ,మున్సిపల్ కమిషనర్లు, ఆర్టీసీ, ఇరిగేషన్ , విద్యుత్తు ,గృహ నిర్మాణం, పోలీసు, వైద్య ఆరోగ్యం, పంచాయితీ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ముందస్తు చర్యల కొరకు సిబ్బందిని అప్రమత్తం చేసి విపత్తును ఎదుర్కొనే దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.



భారీ వర్షాల వల్ల రహదారులు కొట్టుకుపోవడం, ఉద్యాన పంటల నష్టం, ప్రాణ నష్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం తదితర వాటివి జరగకుండా ఆయా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తమై పర్యవేక్షించాలన్నారు. అత్యవసర సహాయం కోసం విపత్తు నిర్వహణ సంస్థ అందుబాటులో ఉంటుందని ప్రజలు గ్రహించాలన్నారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకి రావాలని, వీలైనంతగా మూడు రోజులపాటు ప్రయాణాలను రద్దు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బస్సు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ సంస్థ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రహదారి భవనాల శాఖ, నేషనల్ హైవే, మున్సిపల్ పంచాయతీ శాఖలు ఆయా ప్రాంతాలలో ఉన్న రహదారులపై నిలువ ఉన్న వరద నీటిని ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, విద్యుత్తు, తాగునీటి సరఫరా పునరుద్ధరణ చేసే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నది తీర ప్రాంతాల్లో చెరువులు, కుంటలు,వాటర్ ఫాల్స్ వద్దకు ఎవరు కూడా వెళ్ళవద్దని, బహిరంగ ప్రదేశాల్లో కూడా తిరగవద్దని ప్రజలకు సూచించారు. ఎలాంటి దుర్ఘటన ఘటనలకు తావివరాదని, నీటి పరివాహక ఉన్న ప్రాంతాల్లో ఉన్న కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

లోతట్టు ప్రాంతాలు ఉన్న ప్రజలను సురక్షితంగా పునరావస కేంద్రాలకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని నీటి వనరులు కల్వర్టుల ప్రాంతాలను గుర్తించే విధంగా క్షేత్రస్థాయిలో స్థితిగతులను పరిశీలించాలన్నారు. ప్రజలు కూడా పూర్తిస్థాయిలో అధికార యంత్రాంగానికి సంపూర్ణ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు గ్రామాలలో ప్రజలను చైతన్యపరిచే విధంగా శాఖ పరమైన సూచనలు ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ సిబ్బంది ఈ మూడు రోజులపాటు బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి పునరావస కేంద్రంలో వైద్య సిబ్బందిని కచ్చితంగా ఏర్పాటు చేయాలని, తగిన మందులు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన మేరకు వైద్య సేవలు అందించుటకు సంసిద్ధులై ఉండాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నేకొత్తపల్లి,


# మద్యం దుకాణాల లాటరీ సందర్భంగా పోలీస్ యాక్ట్...




పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని 87 మద్యం దుకాణాలకు లాటరీ తీసే సందర్భంగా పుట్టపర్తి పట్టణంలో 30 పోలీస్ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని సాయి ఆరామం నందు జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసుల ఆధ్వర్యంలో పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ సోమవారం ఉదయం 8 గంటలకు మద్యం షాపులను లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసిన వారు, వారి తరపున హాజరయ్యే వ్యక్తులు గుర్తింపు కార్డుతో రావాలన్నారు. లాటరీ ప్రక్రియను పురస్కరించుకొని మామిళ్ళకుంట క్రాస్ నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రశాంతి పెట్రోల్ బంక్, గణేష్ సర్కిల్, పోలీస్ గెస్ట్ హౌస్, కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ మళ్లింపు చేయడమైనది అన్నారు. దరఖాస్తుదారులు తప్ప ఎవరు లాటరీ ప్రక్రియ జరిగే ప్రాంతానికి రాకూడదని, ఎవరైనా వస్తే వారిని అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ సూచన మేరకు సోమవారం పుట్టపర్తిలో 30 పోలీస్ యాక్ట్ తో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

# నగరంలో చైన్ స్నాచర్ల హల్చల్

## - రెండు రోజుల్లో రెండు చోట్ల చైన్ స్నాచింగ్

## - సాయి నగర్‌లో విఫలయత్నం

## కొవ్వూరు నగర్‌లో రూ.2 లక్షల చైన్ చోరీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని కొవ్వూరు నగర్ లో మాజీ విద్యా శాఖ అధికారి రంగస్వామి సతీమణి లక్ష్మీదేవికి చెందిన రెండు లక్షల విలువ చేసే బంగారు చైన్ ను గుర్తు తెలియని దుండగులు చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారు. ఆదివారం ఉదయం కొవ్వూరు నగర్ ఐదవ క్రాస్ లో తమ ఇంటి సమీపంలో వాకింగ్ కు వెళ్లి పూలు కోసుకుంటుండగా ఒక్కసారిగా ద్విచక్ర వాహనం లో వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలోని చైన్ ను ఎత్తుకెళ్లారు. దీంతో చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో అటు నుంచి హైవే వైపు వెళ్ళిపోయారు.

### సాయినగర్‌లో విఫల యత్నం

సాయి నగర్ నాలుగవ క్రాస్ లో శనివారం ఉదయం ముగ్గు వేస్తున్న మహిళ ల నుంచి చైన్ లాగేందుకు విఫలయత్నం చేశారు. ఆమె ఒక్కసారిగా చైన్ లాగడంతో ఆమె ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో చైన్ విరిగిపోయింది దీంతో వారు అప్రమత్తమై అక్కడి నుంచి జారుకున్నారు. అనంతరం ఆమె నగరంలోని టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వీటిపై దర్యాప్తు చేపట్టారు.

# నేటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు..

## - ప్రత్యేక అధికారులందరూ మండలాల్లోని ఉండాలి..

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తిమేజర్ న్యూస్: సోమవారము జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరగాల్సిన ప్రజాసమస్యల పరిష్కార వ్యవస్థను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సూచనల మేరకు సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ వారం రద్దు చేయడం జరిగిందని, జిల్లాలోని ప్రజలు వయ్య ప్రయాసాలతో ప్రజలు పుట్టపర్తికి రాకూడదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో 14,15,16 తేదీల్లో విస్తారంగా వర్షాలుంటాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రజలు ఇబ్బందులు గురవుతారని పిజిఆర్ఎస్ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయం చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించేలా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు జిల్లా అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# పండుగ సాంప్రదాయ పద్ధతులు మరవద్దు

## - మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ : పండుగ సాంప్రదాయా పద్ధతులు మరువవద్దని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని తన నివాసంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనవిజయదశమి పండుగ సాంప్రదాయాలు, వస్త్రాదరణ కట్టుబాట్ల పై అయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పండుగ సాంప్రదాయాల పరిస్థితి చూస్తుంటే చాలా బాధేస్తుందన్నారు. గతంలో కోదో గొప్పో ఆర్థిక పరిస్థితి ఉన్న



వాహన యజమానులు ఆయుధ పూజ గా వాహనాలకు పూజ నిర్వహించేవారున్నారు. నేడు ఇలాంటి పండుగ సాంప్రదాయాలు కనుమరుగైపోయాయన్నారు. మన సొంత వాహనాలు శుద్ధి చేసుకుని పూజ నిర్వహించడమే ఆయుధ పూజ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాగే గతంలో పండుగ వస్త్రధారణ కట్టుబాట్లు పద్ధతిగా ఉండేవి అన్నారు. నేడు పండుగ వస్త్రాదరణ కట్టుబాట్లు సమాజం పూర్తిగా మరిచింది అన్నారు.రాబోయే రోజుల్లో పండుగలు జరుపుకునే పద్ధతులు మారుస్తామన్నారు.ప్రతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకునే విధంగా మార్పు తెస్తామన్నారు.

# కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ సేవలు చిరస్మరణీయం

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి జగదీష్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలోనూ, పేదరిక నిర్మూలన, పెత్తందారుల దోపిడీకి వ్యతిరేకంగా కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ చేసిన పోరాటాలు, అందించిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ పేర్కొన్నారు. కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ 36వ వర్ధంతి సీపీఐ రూరల్ మండల సహాయ కార్యదర్శి నరేష్ అధ్యక్షతన అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి సమీపంలో ఉన్న సమతాగ్రామములో ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్,ప్రముఖ న్యాయవాది, కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ కుమారుడు ఐ.రవీంద్రనాథ్,జిల్లా కార్యదర్శి సీ. జాఫర్ హాజరయ్యి ఐదుకల్లు సదాశివన్ చిత్రపటం కి పూలమాల వేసి నివాళులర్పించారు. జగదీష్ మాట్లాడుతూ ఐదుకల్లు సదాశివన్ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల కారణంగా స్కూలు విద్య వరకు మాత్రమే చదివి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడై బాల్యంలోనే హరిజనోద్ధరణకు అహర్నిశలు శ్రమించిన మహోన్నతుడు అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం సొంతంగా హాస్టల్ని ఏర్పరిచి పేదల విద్యార్థులకు అన్నం పెట్టిన మహోన్నత వ్యక్తని, సదాశివన్ స్థాపించిన హాస్టల్లో చదువుకున్న వ్యక్తి మన రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య కూడా ఉన్నారన్నారు. ఎక్కువ సంవత్సరాలు బళ్లారి సెంట్రల్ జైలులో గడిపాడని, నీతికి, నిజాయితీకి, నిష్కలంక, రాజకీయ ,జీవితానికి ప్రజాప్రయోజనాల, రాజకీయ, నిబద్ధతకు, మారుపేరు కామ్రేడ్ సదాశివన్ అని కొనియాడారు..కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమకు కృష్ణ జలాల మళ్లింపు ఒక్కటే శరణ్యమని అప్పట్లో సిపిఐ రాష్ట్ర నాయకులు ఐదుకల్లు సదాశివన్ అనేక ఉద్యమాలు పోరాటాలు, వారి నిరంతర కృషి వల్లే నేడు జిల్లాలో కృష్ణా జలాలు రాయలసీమకు వస్తున్నాయన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ మాట్లాడుతూ సదాశివన్ నిరంతరము పేదల అభ్యున్నతి కొరకు పాటుపడిన మహోన్నతుడని సోషలిస్ట్ ఉద్యమంలో ఎనలేని పాత్ర పోషించాడన్నారు, 1935 సంవత్సరంలో అనంతపురంలో గట్టు వెంకట రమణప్ప సహకారంతో కేశవ విద్యానికేతన్ పేరుతో హరిజన హాస్టల్ నిర్వహణ బాధ్యతలను ఐదు కల్లుసదాశివన్ చేపట్టారని, జిల్లాలోని ప్రతి పల్లెను ఇంటింటికి తిరిగి కొర్రలు, జొన్నలు, సద్దలు వసూలు చేసి హాస్టల్లోనే పిల్లలకు ఆహారం పెట్టేవాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు సీమల్లికార్జున, పీ.నారాయణస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రామకృష్ణ మల్లికార్జున,పద్మావతి, రాజేష్ గౌడ్, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి ఎం.రమేష్,అనంతపురం నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి,గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు జయలక్ష్మి, ఏఐ వైఎఫ్ రాప్తాడు నియోజవర్గ కార్యదర్శి ధనుంజయ, మండల నాయకులు నల్లప్ప, రెడ్డప్ప,బలరాముడు, కుల్లాయప్ప,సిపిఐ నగర నాయకులు చాంద్ బాషా, ప్రసాద్, ఫక్రుద్దీన్ మరియు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయంలో మద్యం టెండర్లపై ఖండన

**- పీడిఎస్‌యు విద్యార్థి సంఘం**




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** విద్యార్థులను విద్యావంతులుగా చేసే విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వం మద్యం టెండర్లను నిర్వహించడాన్ని ప్రగతిశీల విద్యార్థి సంఘం ఖండిస్తున్నామని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మమైనటువంటి జేఎన్టీయూ నందు అనంతపురం జిల్లా అధికారులు రాబోవు మద్యం టెండర్లను నిర్వహించడం విశ్వవిద్యాలయ కీర్తిని దిగజార్చడమే అన్నారు. అధికారుల తమ స్వలాభం కోసం వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసించే కేంద్రమైనటువంటి విశ్వవిద్యాలయం ఆడిటోరియం ను ఇలా మద్యం టెండర్లకు ఉపయోగించుకోవడం. చాలా బాధాకరం అన్నారు. ఈ టెండర్లను నిర్వహించడాన్ని ఎవరు కూడా వ్యతిరేకించరు కానీ ఎక్కడైతే భావితరాలకు విద్యాబుద్ధులు అందించే స్థావరాలను ఇలా మద్యం టెండర్లకు ఉపయోగించడం ప్రభుత్వం కు సిగ్గుచేటు విశ్వవిద్యాలయాలనేటివి నిరంతరం పరిశోధన కేంద్రాల నిలయాలుగా ఉన్నటువంటి ఈ స్థలాల్లో ఇలా మద్యం టెండర్లను నిర్వహించడం వలన విద్యార్థుల దృష్టిని మళ్లించడమే ఈ ప్రక్రియను జిల్లాలోని విద్యావంతులు ,మేధావులు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలి అన్నారు. ఎక్కడైతే మద్యం టెండర్లు నిర్వహిస్తున్నారో ఈ ఆడిటోరియం నందు వేలాది మంది విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రదర్శించే ప్రదేశమని మరిచిపోయి ప్రభుత్వ అధికారులు ఈ ఆడిటోరియంను ఉపయోగించుకోవడం చాలా బాధికరం. దీనిని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు.

# నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి

**– భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్**



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలో తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద సిపిఐ నాయకులు, కార్యక ర్తలు చిలమత్తూరు ఘటన అత్యంత బాధా కరం అంటూ నింది తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తాలూకా పోలీస్ స్టేషన్ కు చేరుకోని పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే ఈ విషయంలో దర్యాప్తు పూర్తి చేసి నిందితులను పట్టుకొని శిక్షించాలని పోలీస్ అధికారులను కోరారు..ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ చిలమత్తూరు మండలం నల్లబొమ్మన పల్లి గ్రామంలో అత్తా కోడలపై సామూహిక హత్యాచారం చేయడం చాలా అమానుష్యమన్నారు. సభ్య సమాజంలో ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం కట్టిన చర్యలు తీసుకోవాలని,మహిళలకు రక్షణ కల్పించాలని, బాధితులకు ప్రభుత్వం తోడుగా నిలబడాల న్నారు. దేశంలో,రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో మహిళలపై హత్యాచారలు పెరిగిపోతు న్నాయని తగిన అవగాహన చట్టాల పట్ల ప్రజలకు సమాజంలో కల్పించాల్సిన అవసరం ఉన్నదని, అత్యాచారానికి పాల్పడాలంటే భయపడే విధంగా శిక్షను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పొట్టకూటి కోసం వచ్చిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారికి అండంగా నిలబడి ధైర్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్,ఏఐటియుసి జిల్లా కోశాధికారి బాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి,పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, సిపిఐ నాయకులు సమీవుల్లా,గంగాధర్, కమల్ భాష, చాంద్ బాషా, లింగప్ప, ఆర్. శివ,నాగేంద్ర, జిలాన్ ఖాన్, ఏఐటియుసి నాయకులు సురేష్, ముత్యాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించడం అభినందనీయం..

**– హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య**



**రామగిరి మేజర్ న్యూస్ :** వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించడం అభినందనీయమని హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య పేర్కొన్నారు. యువ గళం పాదయాత్రలో ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది అని, వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని బోయ వాల్మీకి సోదరులు పాదయాత్రలో ఇచ్చిన విన్నపాన్ని గౌరవిస్తూ వాల్మీకి జయంతి నీ ఈనెల 17వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరమైనది అని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు బోయ ,వాల్మీకి సోదరుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య తెలిపారు.

# పనిభారాన్ని వెంటనే తగ్గించాలి

**ధర్మవరం,మేజర్ న్యూస్ :** ఆర్టీసీలో ఉద్యోగుల పనిభారాన్ని వెంటనే తగ్గించాలని ఎం ప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు 8వ రోజు ఆదివారం ఆర్టీసీ ఉద్యోగులు, యూనియన్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎనిభారం విషయంపై డిపో మేనేజర్ దృష్టికి తెలియజేసిన పట్టించుకోలేదన్నారు.ఏ డ్యూటీ స్థానంలోవస్తాయో అదే డ్యూటీలను కొనసాగించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ నిరసనలో నాయకులు ముసా బిఫా,బాబు,శివమ్మ, శంకర పాల్గొన్నారు.